18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 3 సెప్టెంబర్ 2024 పేజీలు : 8

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారించాలి

★ప్రజావాణికి 71 ఫిర్యాదులు ★వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్02)ఃప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారించాలని,ప్రజావాణి కి 71 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా వాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

మిగతా 3లో

### మణికొండలో జిల్లా కలెక్టర్ సందర్శన..



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 02)ః తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ లేక్‌ని జిల్లా కలెక్టర్ శ్రీ శశాంక్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా భారీ వర్షాల దృష్టా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు తెలిపారు. అత్యవసరం ఉంటే కాని ఇంటి నుండి బయటికి రావద్దని స్థానికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, రాజేంద్రనగర్ ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి, గండిపేట ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, డిఈ. దివ్యజ్యోతి, ఎఈఈ. సంజయ్, అధికారులు, కౌన్సిలర్లు పద్మారావు, ఆలస్యం నవీన్‌కుమార్, శ్రీకాంత్ రామచంద్రస్వామి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన లాపలమ





- ఇళ్లల్లోకి చేరిన వరద నీరు
- ప్రధాన రహదార్లన్నీ జలమయం
- నీళ్లల్లో తేలియాడుతున్న ఖరీదైన కార్లు
- చెరువును తలపిస్తున్న లాపలమా గేటెడ్ కమ్యూనిటీ
- నాలలు మూసి విల్లాలు నిర్మించడంతోనే ఈ పరిస్థితి
- వెంచర్ యజమానులిచ్చే కాసులకు కక్కుర్తిపడి...
- ఇష్టానుసారంగా అనుమతులిచ్చిన అధికారులు.!
- చర్యలు తీసుకోవాలంటూ విల్లాల యజమానుల డిమాండ్

శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) : 'కోట్ల రూపాయలు వెచ్చించి విల్లాలు కొంటే... ఒక్క వర్షానికే ఇళ్లల్లోకి వరదనీరు వచ్చి చేరింది. ఖరీదైన కార్లు నీళ్లల్లో తేలియాడుతుండగా... కల కలలాడే రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎన్నో కలలుగని ఖర్చుకు వెనుకాడకుండా... ఖరీదైన విల్లాలు కొంటే... అటు వెంచర్ యజమానులు, ఇటు అనుమతులు ఇచ్చిన అదికారులు మా ఆశలన్నింటినీ నీళ్లలో కలిపేశారు'. ఇది శంకర్ పల్లి మండలం మోకిలా రెవెన్యూ పరిధిలోని లాపలమ గేటెడ్ కమ్యునిటీలోని విల్లాల యజమానుల ఆవేదన. గత రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు కమ్యూనిటీ మొత్తం నీళ్లతో నిండిపోయింద ని వారు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే... ఈ కమ్యూ నిటీలో మొత్తం 212 విల్లాలు ఉండగా అందులో దాదాపు 1000 మందికి పైగా నివాసం ఉంటున్నారు. ఈ విల్లాలను నిర్మించిన ఈపిఎయల్ బిల్డర్లు అక్కడ ఉన్న కాలువలను మూసివేసి సంబంధిత అధికారులకు కాసుల ఎరవేసి... ఇక్కడ విల్లాలు నిర్మించడం ద్వారా వర్షాలు కురుస్తున్నప్పు డు అక్కడ చెరువులోని నీళ్ళన్నీ గొట్టి ముక్కుల కాలువలు మూసివేయడం ద్వారా విళ్ళల్లోకి చేరి చెరువులను తలపిస్తు న్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం కూడా ఇలాంటి సంఘ టనలు జరిగినా సంబంధిత అధికారులు

మిగతా 2లో

## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)ః విద్యార్థులకు ఇంటి దగ్గరి కంటే రెసిడెన్షియల్ పాఠశాలలోనే రక్షణ ఎక్కువగా ఉంటుందనే నమ్మకం, మెరుగైన వసతులు కల్పించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు అన్నారు. సోమవారం మేడ్చెల్ జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ పై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... రెసిడెన్షియల్ పాఠశాలలో చిన్న చిన్న మరమ్మతులను ప్రిన్సిపాళ్లు తక్షణమే చేయించాలన్నారు.

మిగతా 3లో

## లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి

### అధికారులకు కలెక్టర్ శశాంక ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : ఉస్మాన్ నగర్‌లోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ శశాంక ఉస్మాన్ నగర్ లోని లోతట్టు ప్రాంతాలన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఉస్మాన్ నగర్ లో లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలను తక్షణమే అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మంచి నీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపును నిర్వహించి అంటూ వ్యాధులు ప్రబల కుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. వైద్య బృందాలు అప్రమత్తమై, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని వైద్యధికారికి ఆదేశించారు. అనంతరం బాలాపూర్ గణేషుని యొక్క ఊరేగింపు జరిగే మార్గాన్ని మరియు అందుకోసం చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి అక్కడ జరిగే అఅ రోడ్డు పనులను పరిశీలించారు. పనులను 2 నుండి 3 రోజుల్లోగా పూర్తి చేసి వీధి దీపాలను ఏర్పాటు చేయుటకు, శానిటేషన్ నిర్వహించాలని సూచించడం జరిగింది. కలెక్టర్ వెంట మహేశ్వరం ఎసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ ంఇ మరియు మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు హాజరుకావడం జరిగింది.

## కడ్తాల్‌లో వైఎస్ఆర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటం వద్ద పుషాపంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలను కొనియాడారు. 108 అంబులెన్స్, పేదలకు ఆరోగ్యశ్రీ, రెండు రూపాయలకే కిలో బియ్యం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆసరా పెన్షన్లు, రైతు రుణామాఫీ, మైనార్టీలకు 4%రిజర్వేషన్లు వంటి అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన గొప్ప నేత అని కొనియాడారు.వైఎస్ఆర్ స్ఫూర్తితో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు బీఖ్యా నాయక్, జహంగిర్ బాబా, లక్ష్మయ్య, బాలరాజ్, బ్రహ్మచారి, హన్మనాయక్, కందికంటి యాదయ్యగౌడ్, సత్యంయాదవ్, యాదయ్య, అనిల్ యాదవ్, చెన్నయ్య, సుధాకర్ గౌడ్, శేఖర్, మంకీ శ్రీను, క్యామ రాజేష్, కృష్ణయ్య, షాబుద్దీన్, భాను కిరణ్, బోస్ రవి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఇమ్రాన్ బాబా, రాజేందర్, వీర రాఘవులు, మణికిరణ్, శివకృష్ణ, సాయిరాం, శ్రీను, లక్ష్మణ్ నరేష్, శ్రీశైలం, మహేష తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును కలిసిన న్యాట్కో కార్మికులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డితో కలిసి న్యాట్కో పరిశ్రమ కార్మికులు కలిసారు. సోమవారం ఎంపీ రఘునందన్ రావును వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... న్యాట్కో పరిశ్రమ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్మికులతో కలిసి ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు కార్మికుల సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేస్తానని, వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారన్నారు. అంతేకాకుండా త్వరలో పరిశ్రమ దగ్గరకు వచ్చి కార్మికులను కలవనున్నట్లు శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాట్కో పరిశ్రమ కార్మిక నాయకులు రమేష్, కార్మికులు, తదితరులు ఉన్నారు.

## మల్కారంలో ఋణ మాఫీ కాని రైతుల దరఖాస్తుల స్వీకరణ



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతు వేదికను మండల వ్యవసాయాధికారి స్మిత సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వంలో రెండు లక్షల రైతు ఋణమాఫీ కాలేని రైతుల నుండి దరకాస్తులను స్వీకరించారు. అందరి రైతులకు ఋణమాఫీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి సభ్యులు మల్కారం పీఏసీఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్, మల్కారం సహకార బ్యాంక్ సిఓ సురేందర్, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నీట మునిగిన లాపలమ

**మొదటిపేజీ తరువాయి...** మరియు బిల్డర్ నామమాత్రపు చర్యలు తీసుకోవడం ద్వారా తిరిగి మళ్లీ అదే పరిస్థితి తప్పలేదు. సంఘటన తెలుసుకున్న అధికారులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కమ్యూనిటీలోని నీళ్ళని బయటకు పంపడానికి కాలువలను ఏర్పాటు చేస్తున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య విషయం తెలుసుకున్న వెంటనే లాపలమ విల్లలోకి వెళ్లి అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. ఎవరికి ఇబ్బందులు జరగకుండా కమ్యూనిటీలోని నీళ్లను మొత్తం బయటికి పంపిందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




### కోట్ల రూపాయల విచ్చించి విల్లాలు కొంటె నీళ్లలో బతకాల్సి వస్తుంది


కోట్ల రూపాయలు వెచ్చించి విల్లా కొంటె నీళ్లలో బతకాల్సి వస్తుంది. రెండు రోజుల నుంచి కురిసిన వర్షానికి కమ్యూనిటీలోకి మొత్తం నీళ్లు చేరాయి. మా గోడు ఎవరికి చెప్పాలి. గతంలో కూడా ఇలాంటివి జరిగాయి. అధికారులు మరియు బిల్డర్ నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి సంఘటన జరిగింది. వెంటనే తమకు పరిష్కారం చూపాలి.



– విల్లా యజమాని ప్రమోద్

### అధికారులను ఎన్నిసార్లు కలిసినా పరిష్కారంలేదు


– విల్లా యజమాని నాగేంద్ర



తమ కమ్యూనిటీలోకి భారీగా వర్షపు నీళ్లు వచ్చి చెరువులా ఏర్పడిందని, తమకు పరిష్కారం చూపాలని రెండుసార్లు అధికారులను కలిశాం. కాని పరిష్కారం మాత్రం లభించలేదు. గతంలో ఎన్నోసార్లు గ్రామపంచాయతీకి మొరపెట్టుకున్నాం. రెవెన్యూ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చాం. ఎవ్వరు కూడా తమ గోడును పట్టించుకోలేదని. కోట్ల రూపాయలు వెచ్చించి తాము విల్లాలు కొనుగోలు చేస్తే ఇప్పుడు నీళ్లలో ఉండాల్సివస్తుంది.

### అధికారులు శాశ్వత పరిష్కారం చేయాలి

– విల్లా యజమాని అరుణ్



అధికారులు తమ కమ్యూనిటీలోకి నీళ్లు రాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని విల్లా యజమాని అరుణ్ తెలిపారు. గతంలో కూడా ఇక్కడ ఇలాంటి పరిస్థితులు ఏర్పడిన అధికారులు మాత్రం అప్పటికప్పుడే నామమాత్రంగా చర్యలు చేపడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా కాకుండా శాశ్వత పరిష్కారం చేస్తేనే మాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

## పేదల పెన్నిధి ఎన్నో సంక్షేమ పథకాల అమలు ప్రదాత డాక్టర్ వైయస్సార్

### ★టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02):పేదల పాలిటి పెన్నిధి ఎన్నో సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెలలో నిలిచిన వై యస్ రాజశేఖర్ రెడ్డి అని చల్లా అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ మందమల్లమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ ఆయన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఆరోగ్య ప్రదాత, ఫీజు రియంబర్స్మెంట్ తో ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా ఇంజనీర్లుగా పోలీసులుగా తీర్చిదిద్దిన మహానుభావుడు ఆయన వ్యవసాయాన్ని పండుగగా మార్చిన రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు. సిటీ సెంటర్ దగ్గర ముందుగా మహేష్ గౌడ్, దానం నాగేందర్, రోహన్ రెడ్డి వారితో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించిన అనంతరం రాష్ట్ర కార్యాలయంలో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కవితా బాల్ రెడ్డీ, జిల్లా ఉపాధ్యక్షులు దేవగవుని కృష్ణ, సీనియర్ నాయకులు కీసర యాదిరెడ్డి, ఎదుదొడ్ల సురేందర్ రెడ్డి, విజయ వర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మురళి గౌడ్ ,సైదులు యాదవ్, పరీక్షరం కుమార్ ,సంతోష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూవ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : సీఈవో కృష్ణారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు02): డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధులపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల ముందు మురుగు నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. పగటిపూట కుట్టే దోమవల్ల డెంగ్యూ వ్యాధి వసుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు.డెంగ్యూ మలేరియా,మెదడువాపు బోదకాలు వంటి కీటక జనిత వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపీవో సురేష్ మెహన్, ప్రత్యేకాధికారి శ్రీ లక్ష్మి, ఎంపీడీవో శైలజారెడ్డి, ఎంపీవో రవీందర్‌రెడ్డి, మండల వైద్యాధికారులు స్వరుప, మల్లిఖార్జున్,పంచాయితి కార్యదర్శులు,ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో వైఎస్ వర్ధంతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి శేఖర్ అన్నారు. సోమవారం వైఎస్ వర్ధంతిని పురస్కరించుకొని వట్టినాగులపల్లిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఎన్నో అవరోధాలను ఎదురొడ్డి అధికారంలోకి తెచ్చిన మహనీయుడు వైఎస్ అని కొనియాడారు. ఆయన హయాంలో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చినట్లు వివరించారు. అలాంటి మహనీయుడిని స్మరించుకోవడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో బుడాల అరుణ్‌కుమార్ ముదిరాజ్, మొద్ద సాయిరాం ముదిరాజ్, సోమయల మల్లేష్ ముదిరాజ్, చిగూరూ రాజు, మంగలి చిన్న, జైరామ్‌రెడ్డి, మేజూ, వద్దే రమేష్, సాయి తివారి తదితరులు పాల్గొన్నారు.

# ఉట్లపల్లి అంగన్‌వాడి కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్లు

★ఏజెన్సీ నిర్వాహకుల నిర్లక్ష్యం
★అధికారుల పర్యవేక్షణ కరువు


కుళ్ళిన కోడి గుడ్లు రంగు మారిన దృశ్యం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 02): కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ అనుబంధ గ్రామం ఉట్లపల్లి అంగన్‌వాడి కేంద్రంలో కుళ్ళిన కోడిగుడ్ల నిర్లక్ష్యం బయట పడింది. చిన్నపిల్లలకు, గర్భిణీలకు, పౌష్టికాహారంగా పాలను, గుడ్లను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తుంది. ఏజెన్సీల నిర్వాహకంతో నాసిరకం గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఎజేన్సీల సరఫరా చేస్తున్న వస్తులపై అధికారుల పర్యవేక్ష ణ లేకపోవడంతో వారి ఇష్టా రాజ్యంగా మారింది. అంగన్ వ్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులకు చిన్నారులకు, బాలింతలకు నాసిరకమైన చిన్న సైజు గుడ్లు పంపిణీ చేస్తున్నారని, అంగన్వాడి కేంద్రం నుండి తీసుకెళ్లిన గుడ్లను పగలగొట్టి చూడగా అందులో నుండి నల్లటి ద్రవం బయటపడడంతో పాటు, దుర్వాసన వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయంపై అంగన్వాడి నిర్వాహకులను అడగగా కాంట్రాక్టరు సరఫరా చేసినట్లు తెలిపారు. ఇలాంటి కుళ్ళిన గుడ్లను తింటే చిన్నారులు, బాలింతలు, గర్భవతుల పరిస్థితి ఏమిటని, దానికి బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా గుడ్లు 40 నుండి 50 గ్రాముల బరువు ఉంటుంది కానీ అంగన్వాడీ కేంద్రాలకు 30 గ్రాముల తక్కువ బరువుగల కోడి గుడ్లను పంపిణి చేస్తున్నారు. అక్రమాలకు చెక్‌పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రభుత్వ లోగో కూడా వేస్తున్నారు. కాంట్రాక్టరు మాత్రం నాసిరకం, తక్కువ పరిమాణం గల వాటినే సరఫరా చేస్తున్నారు. ఇట్టి విషయంపై అంగన్వాడి టీచర్లు మాత్రం అధికారుల ఒత్తిడితో ఏమి అనలేక పోతున్నారని తెలుస్తుంది. నాసిరకం వస్తువులు పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


కోడిగుడ్డు నుండి నల్లటి పదార్థం


ప్రభుత్వ లోగోతో కూడిన పరిణామం తక్కువగా ఉన్న కోడిగుడ్డు

## కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

### మాజీ వార్డు సభ్యులు తేరేటి రవి ముదిరాజ్


తేరేటి రవి, ఉట్లపల్లి మాజీ వార్డు సభ్యులు

– అంగన్‌వాడి కేంద్రాలలో పేద, మధ్యతరగతి చిన్నారులు, వెళ్తుంటారని, గర్భవతులు, బాలింతలకు కుళ్ళిన కోడిగుడ్లు, నాసిరకం వస్తువులను పంపిణీ చేస్తే వారు ఆనారోగ్యానికి గురి అయితే బాధ్యత ఏవరు వహిస్తారు అని ప్రశ్నించారు. ఇప్పటికే అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, ఆసుపత్రుల పాలైతే లక్షల రూపాయలు పెట్టుకుని చికిత్స చేయించుకునే స్థోమత లేదన్నారు. ఇప్పటి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నాసిరకం వస్తువులు పంపిణీ చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

★ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటా ★జల్ పల్లి ఉస్మాన్ నగర్ లో పర్యటించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ ఉస్మాన్ నగర్ లో సోమవారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. వర్షాల నేపథ్యంలో అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం తప్పితే ఎవరు బయటికి రావద్దని సూచించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జల్ పల్లి మున్సిపాలిటీ ఉస్మాన్ నగర్ ముంపు ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు 50 కోట్ల రూపాయలను నిధులను మంజూరు చేశారన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులకు అడ్డుపడి జల్ పల్లి ముంపు ప్రాంతాన్ని అభివృద్ధి కాకుండా అడ్డుకున్నారన్నారు. ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం అభిమానం ఉన్న వెంటనే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే అధికారులందరూ అప్రమత్తంగా ఉండి జల్ పల్లి ముంపు ప్రాంతాల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి,డిఈ వెంకన్న,ఏఈ ఇస్రాత్ ఆయేషా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 02)ః వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అండగా ఉండాలని కస్తూరి నరేందర్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని భారి వర్షాల దృష్టా అధికారులతో మణికొండ మున్సిపల్‌లోని అధికారులతో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలతో ఇబ్బందిపడుతున్న ప్రతి ఒక్కరికి అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డిఈ. దివ్యజ్యోతి, ఎఈఈ. సంజయ్, ఈఈ సంపత్, జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో సంక్షేమ శ్రామికుడు వైఎస్సార్

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – ఘనంగా వైఎస్సార్ వర్థంతి వేడుకలు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : జనం గుండెల్లో సంక్షేమ శ్రామికుడు దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని ముఖ్యకూడలిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఇబ్రహీంల సంయుక్త ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలు రూపొందించి నిరుపేదలకు అమలు చేసిన మహానుభావుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, 108, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను రూపొందించి అమలు చేశారన్నారు. ఎంతో మంది నిరుపేదల గుండెల్లో గుడికట్టుకున్న మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆయన ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని వివరించారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, యాదయ్య యాదవ్, బాల్ రాజ్‌గౌడ్, తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, అగ్గనూరు బస్వం, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, అందె మోహన్, సింగారం సుదర్శన్, లింగారెడ్డి గూడ అశోక్, సీతారాం, ముబార ఖ్, గంగమోని సత్తయ్య, నడికూడ యాదగిరి యాదవ్, మన్నె రవి, ఆయా మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెండికొండ సిద్ధేశ్వరుడి కృప అందరిపై వుండాలి : ఎంపీ విశ్వేవ్వర్ రెడ్డి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సిద్దులగుట్ట శ్రీ వెండి కొండ సిద్ధేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవం-జాతర గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ జాతరకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి స్వామివారి అభివస్త్రకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... ప్రజలందరికి సిద్దులగుట్ట జాతర శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ ఆస్వామి సుఖసంతోషాలతో చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ పంతులు, పరమేశ్వరి, ప్రేంరాజ్ యాదవ్, దేవేందర్, ప్రదీప్ రెడ్డి, జగ్జీవన్ రెడ్డి, బాతుకు శ్రీనివాస్, వంశీ, వీరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, రాహుల్, శ్రీకాంత్, పరమేశ్ గౌడ్, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు కట్టపై లైటింగ్ ప్రారంభించిన మాజీ మంత్రి సబితా రెడ్డి

★అమావాస్య చీకట్లలో.... నిండు పున్నమి వెలుగులు ★పెద్ద చెరువు సుంద్రీకరణలో అభివృద్ధికి సంబంధించిన మరిన్ని చర్యలు తీసుకోవాలి





బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02): మీర్పేట్ మునిసిపల్ కార్పోరేషన్ 11వ డివిజన్ పరిధిలో గల పెద్ద చెరువు కట్టపై లైటింగ్ ను మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 11వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజకుమార్ ఆధ్వర్యంలో పెద్ద చెరువు కట్టపై లైటింగ్ ను ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేసిన అభివృద్ధి పనులలో భాగంగా పెద్ద చెరువు చుట్టూ కలియ తిరుగుతూ కట్ట వెంబడి నూతనంగా ఏర్పాటుచేసిన "లైటింగ్" ను ప్రారంభించి, అనంతరం చాల సంతోషం వ్యక్తం చేయడంతో పాటు మరియు అభివృద్ధికి సంబంధించి మరిన్ని చర్యలు తీసుకొని మరింత సుందరంగా తీర్చిద్దిద్దాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పర్యటనలో పాల్గొన్న మీర్పేట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి , కార్పొరేటర్లు,కో–ఆప్షన్ సభ్యులు,నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్,డి.ఈ.ఈ వెంకన్న ,ఎ.ఈ.ఈ శ్రీనివాసులు, మేనేజర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, ఆర్.ఓ చంద్ర శేఖర్ రెడ్డి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, పంతంగి మాధవి,మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్,నాయకురాళ్ళు మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ ఏపిజివిబిలో మేనేజర్ లేక స్తంభిస్తున్న సేవలు

★పూర్వపు మేనేజర్ బదిలీపై కల్వకుర్తి బ్రాంచ్‌కు వెళ్ళగా ఆయన స్థానంలో కొత్తవారిని కేటాయించని అధికారులు
★బ్యాంకు సేవలు మొదలు పంట రుణాల రెన్యూవల్‌కై వివిధ గ్రామాలు, తాండాల రైతులకు తప్పని ఇబ్బందులు
★ఏపిజివిబి అధికారులు వెంటనే ఇర్విన్ బ్యాంకుకు కొత్త మేనేజర్‌ను కేటాయించాలంటున్న స్థానికులు, ఖాతాదారులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02):మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ లేక బ్యాంకు సేవలు స్థంభిస్తున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన మేనేజర్ ఈ యేడాది జూన్‌లో కల్వకుర్తి బ్యాంచ్‌కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో బ్యాంకు అధకారులు కొత్త మేనేజర్‌ను కేటాయించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్యాంకు నిర్వాహణకు అవసరమైన మేనేజర్ లేకపోవడంతో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన 2లక్షల రూపాయల లోపు పంట రుణాల మాఫీ పొందిన రైతులు తిరిగి కొత్త రుణాలు పొందడానికి రోజుల తరబడి బ్యాంకు చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంక్‌లో కేవలం ఫీల్డ్ ఆఫీసరే అన్ని తానై చూస్తున్నప్పటికి ఖాతాదారులకు కొత్త రుణాల మొదలు, రైతుల పంట రుణాల రెన్యూవల్ వంటి సేవలకు తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు ఈ బ్యాంకు పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాల రైతులు పేర్కొంటున్నారు. ఇర్విన్ బ్యాంకు సేవలు పొందేందుకు మండల పరిధిలోని అందుగుల, కూభ్యతాండ, చీన్యతాండ, మన్యతాండ, అంతంపేట, నర్సంపల్లి, గిరికొత్తపల్లి, రాందుగ్యాల, ఉమ్మడి కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన ఖాతాదారులు, రైతులు పలు తాండాల నుండి ఇర్విన్‌కు సరైన రహదారులు లేక అనేక వ్యయప్రయాసల మధ్య బ్యాంకుకు వచ్చినప్పటికి మేనేజర్ లేకపోవడంతో తమకు సకాలంలో బ్యాంకు సేవలు అందక రోజుల తరబడి బ్యాంకు చుట్టూ తిరుగాల్సివస్తున్నట్లు వాపోతున్నారు. కాగా ఇర్విన్ ఏపిజివిబిలో కొత్త మేనేజర్‌ను కేటాయింపు విషయమై ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్‌ను సోమవారం మేజర్‌న్యూస్ ఫోన్ ద్వారా వివరణ కోరగా ఇర్విన్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు కేటాయించిన కొత్త మేనేజర్ ప్రస్తుతం సిక్ అయ్యారని, ఆయన స్థానంలో వేరే మేనేజర్‌ను కేటాయించేలా చర్యలకు ప్రధాన కార్యాలయానికి మెయిల్ పంపినట్లు తెలిపారు. అదేవిధంగా స్థానికంగా మేనేజర్ లేక బ్యాంకు సేవలకు ఎలాంటి ఆటంకం కలుగకుండ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

### రైతులు, ఖాతాదారుల సౌకర్యార్థం కొత్త మేనేజర్‌ను కేటాయించాలి



పగడాల రవితేజ – మాజీ జడ్‌పిటిసి, మాడ్గుల

ఇర్విన్ గ్రామీణ వికాస్ బ్యాంకులో పనిచేసే మేనేజర్ కల్వకుర్తి బదిలీపై వెళ్ళి మూడు నెలలు కావస్తున్నా అధికారులు కొత్త మేనేజర్‌ను కేటాయించడం లేదు. దీంతో నిత్యం మండలంలోని వివిధ గిరిజన తాండాలు, మారుమూల గ్రామాల రైతులు, మహిళలు, ఖాతాదారులు తమపనులు మానుకొని బ్యాంకుకు వస్తున్నప్పటికి మేనేజర్‌ను లేకపోవడంతో వారికి సకాలంలో బ్యాంకు సేవలు అందడం లేదు. రైతులు, ఖాతాదారుల ఇబ్బందులు గుర్తించి ఏపిజివిబి అధికారులు వెంటనే ఇర్విన్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు కొత్త మేనేజర్‌ను కేటాయించాలి.

# జల్‌పల్లి లోతట్టు ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ శశాంక్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలమయం అయిన జల్ పల్లి లోతట్టు ప్రాంతాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సోమవారం సందర్శించారు. జలమయమైన ఉస్మాన్ నగర్ పరిసర ప్రాంతాలలో సక్రమంగా లేని నాళాల ద్వారా ఇళ్లలోకి నీరు చేరిన విషయాలను అక్కడున్న ప్రజలను, మున్సిపల్ అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.లోతట్టు ప్రాంతాలలో ఉంటున్న ప్రజలను తక్షణమే అక్కడనుండి సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసి, మెడికల్ క్యాంపును నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.వర్షాలు వస్తే ఉస్మాన్ నగర్ లో ఈ దుస్థితికి గల కారణాల గురించి ఆరా తీశారు. మరోసారి ఇలా జరగకుండా చూడాలంటే ఏం చేయాలన్న అంశంపై అధికారుల సలహాలు సూచనలు తీసుకున్నారు. మరోసారి వర్షాల వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం బాలాపూర్ గణేశుని యొక్క ఊరేగింపు జరిగే మార్గాన్ని సందర్శించారు. బాలాపూర్ గణేశుని ఊరేగింపు మార్గంలో ఏర్పాట్లను పరిశీలించి,అక్కడ జరిగే సిసి రోడ్డు పనులపై ఆరా తీశారు. రెండు మూడు రోజుల్లోగా పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. అలాగే రోడ్ల వెంబడి వీధి దీపాలను ఏర్పాటు చేసి, శానిటేషన్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, వార్డు కౌన్సిలర్ మజర్ అలీ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ సేవలు చిరస్మరణీయం

– బీజేఎంపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడి అన్నారు. సోమవారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15 వ వర్ధంతిని పురస్కరించుకొని కార్పోరేషన్ పరిధిలోని అంబేడ్కర్ సర్కిల్లో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి వైఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ హయాంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తు చేశారు. నేటికీ అవే పథకాలను ప్రభుత్వం అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. వైఎస్ తన చివరి శ్వాస వరకు ప్రజల కోసమే బతి కారని గుర్తు చేశారు. ఆయన సేవలు నేటి యువతకు ఆదర్శనీయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ బీసీసెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, బీజేఎంపీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్, సీనియర్ నాయ కులు భోగాల శ్రీనివాస్, కట్ట విష్ణు, శాంతికుమార్, కృష్ణ, మేడ సుధాకర్, సుధా కర్, అమీన్, రాంప్రసాద్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# జన హృదయ నేతకు ఘనమైన నివాళలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 02): ప్రజల గుండెల్లో నిలిచిన మహానాయకుడు, పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి అని కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అజీజ్ కొనియాడారు. వైఎస్ఆర్ 15 వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదే కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాజశేఖర్‌రెడ్డి బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని, రైతుల నుండి సామాన్య ప్రజానికం వరకు సేవలు అందించిన జనహృదయ నేతని గుర్తుచేసుకున్నారు. 104,108, వాహనం ప్రవేశపెట్టి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారని, విద్యార్థులకు ఫీజురీయంబర్స్‌మెంట్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల మనస్సులో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, ఎగ్గిడి కృష్ణ, జగదీష్, బుక్క పాండురంగారెడ్డి, రామ్‌రెడ్డి, కొలుకుల కుమార్, అనిల్, యాదగిరి, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోకి వర్షం నీరు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 02 ) : కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై నిలిచే శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోకి వర్షపు నీరు చేరింది. ఈ స్వామి వారికి ఆస్తులు ఎన్ని ఉన్నా అభివృద్ధికి మాత్రం అడుగుపడటంలేదు దేవాదయశాఖ అధికారులు రెవెన్యూపై పెట్టిన దృష్టి ఆలయ అభివృద్ధికోసం ఇదివరకు అడుగు ముందుకు వేసిన దాఖలాలు లేవు. గ్రామస్తులు దేవాలయ కమిటి సభ్యులు ఎన్నోరకాలుగా ప్రయత్నాలు జరుపుతున్నప్పటికి ఈ ఆలయం మాత్రం అభివృద్ధికి నోచుకోవడంలేదు. ఎందుకు నిలువెత్తు సాక్షం ఇటీవల కురిసిన వర్షం నీరు గర్భగుడిలోకి చేరడమే. ఏదిఏమైనా ఆ లక్ష్మీనరసింహస్వామి కటాక్షం ఆయనకు ఎప్పుడు లభిస్తుందో అని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది ఇది కొందుర్గులోని పెండ్యాల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం పరిస్థితి ఇప్పటికైనా పాలకులు గానీ, దాతలు గానీ, దేవాదయ శాఖ ఆద్వర్యంలోనైనా ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ఎమ్మెల్యే సహకారంతో ముందడగు వేస్తాం

దేవాలయ కమిటి చైర్మన్ చేవెళ్ళ కృష్ణయ్య



శ్రీలక్ష్మీనరసిం హస్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఎన్నో రకాలుగా ప్రయ త్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధికి సహ కరిస్తారని ఆశిస్తు న్నాం. దాతలు సైతం సహకరించి దేవాలయాన్ని నిర్మించుకునే అవకాశం వస్తుందని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నాం. వర్షం నీరు దేవాలయంలోకి చేరడంతో వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నాం

# ప్రజా ప్రతినిధుల సహకారంతో యథేచ్ఛగా భూకబ్జా

★విజయపురి కాలనీలో కబ్జాకు గురైన 2200 చదరపు అడుగుల పార్క్.. ★కబ్జా చేసిన వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ★పార్కు స్థలాన్ని పక్కనున్న ప్లాట్ల బై నెంబర్లతో రిజిస్ట్రేషన్ల ..



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02): పార్కు స్థలాన్ని కాపాడుట కొరకై బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ జి. రఘుకు బాలాపూర్ నివాసులు వినతిపత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ 18వ డివిజన్లో సర్వేనెంబర్ 75 /1 విజయపురి కాలనీలో కబ్జాకు గురి అయిన 2,200 చదరపు అడుగుల పార్కు స్థలాన్ని కాపాడాలని 15వ వార్డు కాంటెస్టెడ్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్, బోరా రవి మాదిగ, నీరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, మస్కూరి సుధాకర్, తదితరులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. రఘుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. బాలాపూర్ గ్రామ వాసులు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో 18 వ వార్డులో ఉన్న సర్వే నెంబర్ 75/1 విజయపురి కాలనీ కి సంబంధించి బహిరంగ పార్కు స్థలాన్ని కేటాయించడం జరిగింది. బాలాపూర్ గ్రామానికి చెందిన కొందరు నేతలు ఈ పార్కు స్థలంపై కన్ను వేసి 25 సంవత్సరాల క్రితం లేఅవుట్లు ఓపెన్ ప్లేస్ లో చేసి ఉన్న స్థలాన్ని పక్కన ప్లాట్లు బై నెంబర్లతో దాదాపు పది డాక్యుమెంట్లతో 2200 గజాలు స్థలాన్ని కొందరు మునిసిపాలిటీకి చెందిన ప్రజాప్రతినిధుల సహకారంతో యథేచ్ఛగా కబ్జాకు పాల్పడ్డారని హెచ్చరించారు. ఈ స్థలంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటూ షెడ్లు వేసుకుంటూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి అన్యాక్రాంతం చేస్తుంటే మునిసిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులందరూ అనుకుంటున్నారు. మున్సిపల్ అధికారులకు టౌన్ ప్లాన్ అధికారులకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తమకు ఏమీ పట్టనట్లు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని పలువురు వాపోతున్నారు. విచిత్రం ఏమిటంటే పేదవాడు 60 గజాల స్థలంలో గూడుకట్టుకుంటే అడ్డగోలుగా కూలగొట్టి మీకు పర్మిషన్ లేదంటూ నానా హంగామా చేసే అధికారులు మరి ఈ కబ్జా స్థలం గురించి కళ్ళున్న కబోదులుగా ఎందుకు మారుతున్నారని వారు ప్రశ్నించారు...? వారు షెడ్డులతో ఇల్లు నిర్మిస్తుంటే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు సందేహాలకు తావిస్తుందని అన్నారు. మునిసిపల్ అధికారులు ఇందులో భాగస్వామ్యులు అయ్యారా... అనే అనుమానం కలుగుతుందని వారు ప్రశ్నించారు...? వందల కోట్ల రూపాయల విలువచేసే ప్రజా స్థలాన్ని పార్కు స్థలాన్ని కబ్జా చేస్తుంటే అటువైపు చూసిన పాపాన పోవడం లేదని గ్రామవాసులు అనుకుంటున్నారు. ఇప్పటికైనా వందల కోట్ల విలువ చేసే 2200 గజాల స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడవలసిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చెయ్యడమే కాక హైడ్రాకు కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వినతి పత్రం ఇవ్వడంలో బాలాపూర్ గ్రామ వాసులు.

## పేద ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్సార్

★వైయస్సార్ వర్ధంతి సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):గత కాంగ్రెస్ పాలనలో అనేక సంక్షేమా పథకాలను ప్రజలకు అందించి,పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరంనియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రి ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీలోని పలు కాలనీలు వరదల కారణంగా నిటమునిగిన కుటుంబాలకు బియ్యం,నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ సెల్ చైర్మన్ హర్షద్ షేక్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.వరదల కారణంగా జీవనోపాది కోల్పోయిన ఇతర బాధితులను ఆదుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.సుమారు వంద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మాస్న రవి కుమార్, వార్డు కౌన్సిలర్ యాదగిరి, జంగారెడ్డి, జల్ పల్లి మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పజిల్ ఖాద్రి, సయ్యద్ అలీ పాషా, సుమన్, కుస్రో, మహబూబ్,షారుఫ్, అఫ్జల్, ముస్తఫా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర క న్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్
– గుడిపల్లి శ్రీనివాస్‌కు జర్నలిస్టుల శుభాకాంక్షల వెల్లువ



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ అన్నారు. మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా గుడిపల్లి శ్రీనివాస్ నియామకం పట్ల సోమవారం పట్టణంలోని ఆయన నివాసంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున గుడిపల్లి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా కార్డులు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. అదేవిధంగా సమాజంలో జర్నలిస్టుల విలువలు కాపాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. మఫిషియల్ జర్నలిస్టు కమిటీ కన్వీనర్‌గా గుడిపల్లి శ్రీనివాస్ నియామకం కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో వైఎస్ఆర్‌కు కాంగ్రెస నాయకుల నివాళి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్టీసి బస్టాండ్ ఎదుట రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ హాయంలో పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసినట్లు తెలిపారు. 108, 104 అంబులెన్స్ సేవలు, పేదలకు ఆరోగ్యశ్రీ, మహిళాగ్రూపులకు పావలా వడ్డీ రుణాలు, రైతులకు రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దివంగత రాజశేఖర్‌రెడ్డిదని కొనియాడారు. వైఎస్ ఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ ఖలీల్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, విజయ్‌నాయక్, బాబా, గాజుల సురేష్, పులికంటి మైసయ్య, అవ్వారి శివలింగం, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ ఆలీం, సురేష్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కరీం, శేఖర్‌గౌడ్, దేవరశెట్టి మహేష్, వగ్గు జంగయ్య, ఫరీద్, వస్పుల శ్రీకాంత్, ఫిరోజ్, విజయ్ రాథోడ్, పురుషోత్తం, నాజర్, శ్రీను నాయక్, రాగ్య, రఫీ, శ్రీను, కృష్ణ నాయక్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభచాటిన ఆశిరెడ్డిపల్లి చిన్నారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాగుల భరత్, పార్వతి దంపతుల కుమార్తె కాగుల అపర్ణ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభను చూపి ప్రథమస్థానంలో నిలిచినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి తెలిపారు. హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్‌లో సరస్వతి విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న ఈ చిన్నారి ఇటీవల మేడ్చల్‌లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే అండర్ (12-14) గ్రాండ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను చాటి ప్రథమ స్థానంలో నిల్చినట్లు ఆయన వెల్లడించారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభచూపిన అపర్ణ, ఆమె తల్లదండ్రులకు ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఆశిరెడ్డిపల్లి గ్రామస్థులు అభినంధనలు తెలిపారు.

## దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి




బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02): దివంగత మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మందమల్లమ్మ చౌరస్తాలో ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నేతలు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నక్క బాలకృష్ణ, ధరావత స్వామి నాయక్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి ,ఎర్రవెల్లి అరుణ యాదగిరిరావు, రవీందర్, నక్క కిషోర్, తిరుమలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వై ఎస్ ఆర్.



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి జననేత స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహిం చారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్మాస్గూడ వద్ద ఉన్న వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతం నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నువ్వు లేని లోటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తీరని లోటు. నువ్విచ్చిన ధైర్యం స్ఫూర్తి ఆదర్శం తోనే మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో మూడు రంగుల జెండా ఎగురుతుంది అన్నారు. యూత్ అధ్యక్షుడు బొయపల్లి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ... నీ రూపం తెలుగు ప్రజల గుండెలో పదిలం. జనహృదయనేత మా యాదిలో రాజన్న కొలువై ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు వైయస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎన్. మల్లారెడ్డి,కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులు పుష్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక్ పర్యటన



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02): రానున్న గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని బాలపూర్ నుండి చాంద్రాయణ గుట్ట వరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ పర్యవేక్షిం చారు. ఈ పర్యటనలో బాలాపూర్ గణేష్ ఉత్సాహ కమిటీ సభ్యులు జల్ పల్లి కమిషనర్ వాణి రెడ్డి,బి.ఎం.సి కమిషనరు జి.రఘు, బాలాపూర్ సిఐ భూపతి, పోలీస్ సిబ్బంది,బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ పారిజాతా రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గణేష్ ఉత్సహ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్, పుల్ల నరహరి గౌడు, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## – నిత్యావసర సరుకులు పంపిణీ





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : గత మూడు రోజులుగా భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులు అధైర్య పడొద్దని.. అండగా ఉంటామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన బాధిత కుటుంబానికి రూ.10వేలతో పాటు వారం రోజులకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారభించారు. ఈ సందర్భంగా బాధితులకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వారి చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అంధజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. ఓ వైపు కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుండల్లా జలకళ సంతరించుకుందని, మరో వైపు వర్షాల కారణంగా ఎంతో మంది నష్టపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు నగదుతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, బాబర్ ఖాన్, యాదయ్య యాదవ్, బాల్‌రాజ్‌గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరు బస్వం, యువజన కాంగ్రెస్ నాయకులు అందె మోహన్, కుమార్ స్వామి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, సింగారం సుదర్శన్, ఇబ్రహీం, లింగారెడ్డిగూడ అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెలిజర్ల గ్రామంలో…

కురిసిన భారీ వర్షాల కారణంగా ఫరూఖ్‌నగర్  మండల పరిధిలోని వెలిజర్ల గ్రామానికి చెందిన చింతకొండ పల్లి సత్తయ్య ఇల్లు కూలిపోయింది. దీంతో విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు స్థానిక నేతలతో కలిసి వెలిజర్ల గ్రామంలో ఇల్లు కూలిన బాధితున్ని పరామర్శించారు. బాధితునికి రూ.10వేలతో పాటు వారానికి సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, జాంగిరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై దృషి కేంద్రికరించాలి

★జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ ★గ్రామ పంచాయతీ కార్యదర్శిపై అగ్రహం



కందకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ తెలిపారు. సోమవారం కందుకూరు మండలం కొత్తగూడ గ్రామాన్ని అకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో ఎస్సీ కాలనీలోని పరిసరాలను పరిశీలించి, అక్కడక్కడ నీరు నిలిచి ఉండడం చూసి శానిటేషన్ సరిగా చేయడం లేదని అడిగారు. గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ డ్రైవ్ జరగడం లేదని, కంపోస్టు యార్డు వద్ద తడిచెత్త పొడి చెత్త సెగ్రిగేషన్ నిర్వహణ లేదని, గ్రామంలో ఇంటిపన్నులకు డిమాండ్ నోటీసులు ఇవ్వలేదని కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సరిత, ఎంపీవో గీత సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రమాదకర చెట్ల కొమ్మలను తొలగించిన నవోదయ యూత్ అసోసియేషన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్‌లో ప్రమాదకరంగా మారిన చెట్లను నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు తొలగించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్ నేత మాట్లాడుతూ.. భారీగా పెరిగిన చెట్ల కొమ్మలు ప్రమాదాలకు కారణం కాకుండా చూస్తున్నామన్నారు. ఈ మేరకు ముందస్తు జాగ్రత్తగా చెట్లను తొలగించామని వివరించారు. ఈ కార్యక్రమంలో చింటూరెడ్డి, రాజు, మల్లేష్ నేత, భాస్కర్ నేత, శివ, నవీన్ నేత తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని అకస్మీక తనిఖీ చేసిన జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 02): మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సోమవారం జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి అకస్మిక తనిఖీ చేపట్టారు. పాఠశాలలో వంటగది, కూరగాయలు, గోదాములో స్టాక్ తనిఖీ చేశారు. తరగతి గదులు,డార్మెటరీ, టాయిలెట్లు, మెడికల్ క్యాంపును పరిశీలించారు. తరగతులలో విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైన సమస్యలు ఇంచార్జ్ తెలిపాలని ఆయన  విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం ఎటువంటి సమస్యలు లేవని విద్యార్థులు సీఈవోతో తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో సరిత, పంచాయతీ ఉమాదేవి, ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు ఉన్నారు.

★★ రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంఎంవో, మండల వైద్యాధికారి  డాక్టర్ పద్మావతిలు మండలంలోని నేదునూరు సాంఘీక సంక్షేమ వసతి గృహం, మాడల్ స్కూల్ హస్టల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను సందిర్శంచారు. ఈసందర్భంగా వారు  వర్షాకాలంలోసీజనల్ వ్యాధులకు ప్రబలే అస్కారం ఉన్నందున విద్యార్థులు వ్యక్తి గత  శుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, వంట పాత్రలపై, ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట సూపర్‌వైజర్స్, ఏఎన్ఎం అర్చన, ఆశాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ హస్టల్‌ను తనిఖీ చేసి ఎంపీడీవో శైలజారెడ్డి





మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 02): మహేశ్వరం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్నిసోమవారం  ఎంపీడీవో శైలజారెడ్డి తనిఖీ చేశారు. బాలికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వంటగదిని పరిశీలించి ,వంటవారికి పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహారం అందిచాలని సూచించారు.అంతకు ముందు మహేశ్వరం గ్రామ పంచాయితిలో కార్యాలయంలో ,కార్యదర్శి పరిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు.పరిసరాలను ఎప్పటికప్పడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఎంపీవో రవీందర్‌రెడ్డి, కార్యదర్శి సుజాత,శైఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# జరిగిన సమస్య ఎత్తిచూపే కంటే పరిష్కారం చూపించాలి

–సమాజిక సాంఘిక సేవ కార్యకర్త కందకండ్ల సిద్దురెడ్డి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02) : శంషాబాద్ పాల్మాకుల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఉదంతం తెలుసుకుని... శంషాబాద్ పట్టణానికి చెందిన సామాజిక –సాంఘిక సేవా కార్యకర్త కందకండ్ల సిద్దురెడ్డి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... నేను పట్టిన శంషాబాద్ మండలంలోనే ఈ పాఠశాల వున్నది ఇక్కడి సమస్యను కేవలం రాజకీయ అంశంగానే చూస్తున్నారు కాని నేనెందుకు సమస్య పరిష్కారం కోసం భాధ్యతను తీసుకోకూడదన్న కోణంలో నేడు సమాజంలో ఎవరూ ఆలోచించడం లేదన్నారు. దేశం నాకేమిచ్చింది అనేది కాకుండ దేశానికి నేనేమిచ్చానన్న నినాదంలోనే నేను పయనిస్తున్నాను. సమాజంలో ప్రతీఒక్కరు ఇలానే ఆలోచించాలని కోరుకుంటున్నాన్నారు. నేను శంషాబాద్ మండలంలో వున్న ప్రభూత్వ పాఠశాలలో సాంఘిక సేవాకార్యక్రమంలో భాగంగా అధికారులు రాతపూర్వకంగా అనుమతిస్తే ఇక్క మౌళిక సదుపాయాలు నాసొంత నిధులతో చేయిస్తాని ముందుకొచ్చారు. ఇక్కడున్న ముఖ్యమైన సమస్య మినరల్ వాటర్ ప్లాంటు, వాష్ రూములు, పుస్తకాలు, డ్రస్సులు, షూ లాంటి మాదృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తానని కందకండ్ల సిద్దురెడ్డి హామీనిస్తు ముదంకు  వచ్చారు. ఎంఈఓ, హాస్టల్ నోడల్ ఆఫాసర్ తదితర అధికారులు తొందరగా అనుమతిస్తే పనులు మొదలు పెడుతానని మీడియాముఖంగా తెలిపారు.

# పారిశుధ్య నిర్వాహణలో పంచాయతి కార్మికుల సేవలు వెలకట్టలేనివి

★గ్రామపంచాయతి సిబ్బందికి రెయినకోట్లు పంపిణీ చేసిన తాజా మాజీ సర్పంచ్ ఎల్.ఎనరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజారోగ్యానికి పాటుపడుతున్న పంచాయతి పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మనర్సింహ్మారెడ్డి అన్నారు. భారీ వర్షాలతో సీజనల్ వ్యాధులు ధరిచేరే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్మికులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతి పారిశుధ్య కార్మికులకు మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి సొంత నిధులతో రెయిన్‌కోట్లు సమకూర్చి సోమవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాన్ని లెక్కచేయకుండా గ్రామపంచాయతిలోని అన్ని వార్డులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వర్షాల నుండి రక్షణకుగాను మానవతాదృక్పథంతో గ్రామపంచాయతీ సిబ్బందికి  రెయిన్ కోట్లను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మంగళపల్లి నర్సింహ్మా, లాయక్ అలీ, బాచిరెడ్డి నరేందర్‌రెడ్డి, గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, గూద రాములు, గూడూరు సురేందర్ రెడ్డి, మూడ అశోక్, బోసు వెంకటేష్, సురేష్, పంచాయతి పారిశుధ్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

★వైరల్ ఫీవర్ ప్రాణాంతక జ్వరాలు కావు ★ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి
★ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి ★భారీ వర్షాల కారణంగా ర్యాపిడ్ రెస్పాన్స్‌టీంను ఏర్పాటుచేశాం: రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓ బి. వెంకటేశ్వరరావు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): వర్షాకాలం నేపథ్యంలో విషజ్వరాలు, అంటువ్యాధులు ధరిచేరే అవకాశం ఉన్నందున ప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ బి. వెంకటేశ్వర్‌రావు సూచించారు. భారీ వర్షాలతో సీజనల్ వ్యాధుల నేపథ్యంలో సోమవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ గీతతో కలిసి ఆయన ఆమనగల్లు ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ, గదులు పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ అంటువ్యాధులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. దోమల నివారణకు తమ ఇండ్ల పరసరాల్లో వర్షపునీరు నిల్వకుండ జాగ్రత్తలు పాటంచడంతో పాటు చెత్తా చెదారం వేయకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా దోమల నివారణకు నీటినిల్వ కారణమని, అవి లేకుండా నిర్మూలించుకోవాలన్నారు. డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వంటి జబ్బుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి మందులను వాడాలని పేర్కొన్నారు. జ్వరానికి ప్యారాసెట్మాల్ ట్యాబ్లెట్ సరిపోతుందని, మూడు రోజుల తర్వాత జ్వరం తగ్గకుంటే పరీక్షల అనంతరం చికిత్స పొందాలని ఆయన సూచించారు. ఆమనగల్లు కమ్యూనిటి హెల్త్ సెంటర్ నూతన భవనాన్ని 8నెలల్లోనే పూర్తచేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ప్రస్తుతం ఇరుకు భవనంలో వైద్య చికిత్సలు అందజేయడం జరుగుతుందని, విశాలమైన ప్రభుత్వ భవనం ఏదైనా ఉంటే అందులోక ప్రభుత్వాసుపత్రిని మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అతి భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు గురవుతారని గ్రహించి రంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలం, డివిజనల్ కేంద్రాల్లో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఎక్కడైనా అంటువ్యాధులు వ్యాప్తి చెందితే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తక్షణం వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. నీటిని కాచి వడపోసి తాగాలని ఆయన సూచించారు. 2022లో 753, 2023లో 565, 2024లో 210 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, గతంలో కంటే ఈ ఏడాది తక్కువగా నమోదైనట్లు ఆయన గుర్తు చేశారు. వైరల్ ఫీవర్ బారిన పడ్డ ప్రజలు ద్రవ పదార్థాలు త్రాగునీరు ఎక్కువగా తీసుకోవాలని ఫ్లూ జ్వరాలు ఐదు రోజుల తర్వాత పరీక్షలు చేసుకొని, తగ్గకుంటే వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలన్నారు. వర్షాకాల సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు భయాందోళనకు గురికావద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు మలేరియావి మూడు కేసులు, చికెన్ గున్యా కు చెందినవి 13 కేసులు నమోదయ్యాయన్నారు. పసిపిల్లలకు డయేరియా, వాంతులు, వీరేచనాలు, కామెర్లు, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉన్నట్లు ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు, గ్లూకోజులు అందుబాటులో ఉన్నాయని, ఎవరు మందులు బయట కొనుగోలు చేయవద్దని డిఎం అండ్ హెచ్‌ఓ సూచించారు. ముఖ్యంగా కుక్కకాటు, పాముకాటు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతగృహాలలో, గురుకులాలలో వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని, ప్రతి హాస్టల్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలు సలహాలు సూచనలు అందజేస్తున్నట్లు డాక్టర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సమావేశంలో వైద్య అధికారులు డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర, నాగరాజు సిబ్బంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): నేతన్నకు చేయూత పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి 90కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఆమనగల్లు పట్టణంలో పద్మశాలీ సంఘం నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉంచి పద్మశాలీ సంఘం నాయకులు క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రికి, రాష్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు గుర్రం కేశవులు, అవ్వారి శివలింగం, ఖాదర్, కృష్ణనాయక్. పులికంటి మైసయ్య వస్పుల శ్రీశైలం,శ్రీనివాస్‌రెడ్డి. జగన్, శ్రీకాంత్, సురేష్. ఖలీం, మల్లేష్, నాజర్, విజయ్ రాథోడ్, ఫరీద్, మహేష్, బాబా, శేఖర్, శ్రీను, పురుషోత్తం, మన్న సత్యనారాయణ, శ్రీను నాయక్, అలీం, సత్తయ్య, రంగయ్య, చంద్రశేఖర్, బుచ్చయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇర్విన్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై వ్యక్తి మృతి

★భార్య కుటుంబీకులే హత్యచేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరించారని మృతుడి కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు : సి.ఐ జగదీష్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): మాడ్గుల మండలం ఇర్విన్ సమీపంలో ఆమనగల్లు - చారగొండ ప్రధాన రహదారిపై సోమవారం తెల్లవారుజామున నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామానికి చెందిన కొమ్ము అశోక్ అనే వ్యక్తి బైక్ అధుపుతప్పి చెట్టును ఢీకొట్టి తీవ్ర రక్తగాయాలతో పడివున్నట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ తెలిపారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న తాము సంఘటనా స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని గతకొంత కాలంగా మృతుడి భార్య అయిన ఇర్విన్ గ్రామానికి చెందిన సాలమ్మతో సంసార విషయంలో గొడవలు జరుగుతున్నందున ఆమె కుటుంబీకులే అశోక్‌ను హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదుచేసినట్లు సి.ఐ వెల్లడించారు. ఈమేరకు మృతుడి కుటుంబీకుల ఫిర్యాదము మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ జగదీష్ వివరించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం జన్మదిన వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం అని బీజేపీ సీనియర్ నాయకుడు పీసరి సతీష్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలు మొయినాబాద్ లో ఆయన నివాసంలో సోమవారం ఘనంగా జరిగాయి. బీజేపీ సీనియర్ నాయకుడు పీసరి సతీష్ రెడ్డి, టీజేవైఎం జిల్లా అదికార ప్రతినిధి కూతురు మహేందర్ ప్రభాకర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే రత్నంకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్‌గా దొంతగోని శివ కృష్ణ ఎంపిక



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 02):అఖిల భారతీయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా మండల పరిధిలో మాల్ , గ్రామానికి చెందిన శివ కృష్ణ నియమితులాయ్యారు. గత రెండు రోజులుగా నల్గొండ జిల్లా ఎచూరి గార్డెన్స్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలొ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ,కార్యదర్శి ఝాన్సీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ గా ప్రకటించారు . సోమవారం .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్రా శాఖ కీ ధన్యవాదాలు తెలిపారు . రాష్ట్రంలో విద్యార్థి సంఘ సమస్యల పైన పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

## వర్షంలోనే ...పారిశుద్ధ్య పనులు ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించండి

సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన : ఎంపీ ఓ శ్రీలత



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 02): ఎడతెరిపి సుమారు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు , ప్రబలకుండా నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా చేయడానికి యాచారం మండలం అన్ని గ్రామ పంచాయతీలలో వర్షంలోనే సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేస్తున్నారని యాచారం ఎంపీ ఓ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆయా గ్రామాలలో సీజన్ వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్ర పాటించాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకి నీరు నిల్వ ఉండే చోట , డ్రైనేజీ లో కూరుకుపోయిన చెత్తా,చెదారాన్ని
తొలగించే బాధ్యత సిబ్బందితో పటు ప్రజలు బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఎందుకంటే ప్రజల ఆరోగ్య పరిస్థితులను చక్కదిద్దేందుకు శాంటేజర్, బీజింగ్ పౌడర్ వీధులలో రోడ్లపై కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో సహకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ తిరుపతయ్య, రవికుమార్, రాజు, వేణు, శోభారాణి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.